# ఉత్తమ టీఎల్ఎం ద్వారానే గుణాత్మక విద్య : ఎమ్మెల్యే యెన్నం



టీఎల్ఎంలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ఉత్తమ బోధనాభ్యసన సామగ్రిని తయారు చేయడం ద్వారానే విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని, తద్వారా విద్యారంగంలో గుణాత్మక మార్పులు తీసుకురావచ్చని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. మహబూబ్‌నగర్ మోడల్ బేసిక్ హై స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా టీఎల్ఎం మేళాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తాము తయారుచేసిన వినూత్నమైన గిలిలీను ప్రదర్శించడం వలన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇద్దరికీ బోధనఅభ్యాస ప్రక్రియ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తమ సృజనాత్మక నైపుణ్యాలను ఉపయోగించి తయారు చేసిన కొత్త బోధన పద్ధతులను ఇతరులతో పంచుకోవడానికి ఈ మేళా ఒక చక్కని వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తమ ఆలోచనలను, అనుభవాలను పంచుకోవడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చుకోవడానికి ఈ మేళాలు గొప్ప అవకాశం కల్పిస్తాయని తెలిపారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ లోకం ఈ మేళాలను సద్వినియోగం చేసుకొని, నూతన బోధనా విధానాల ద్వారా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. చక్కటి ప్రదర్శనలు చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మండల స్థాయిలో నిర్వహించిన మేళాలో బహుమతి పొందిన 169 బోధనోపకరణాలను జిల్లాస్థాయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## కొత్త రైల్వేలైన్‌కు

# సర్వే పూర్తి

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ డివిజన్లోని డోర్నకల్, హైదరాబాద్ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త లైన్‌కు సంబంధించిన సర్వే పూర్తయినట్లు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త రైల్ మర్గంతో గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి పదార్థాల సరఫరాకు ఎంతో ఉపయోగప డుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డోర్నకల్ స్టేషన్ ,సికింద్రాబాద్ విజయవాడ, మ(రి)పేట్ దక్షిణ మధ్య రైల్వేలో సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, వనపర్తి, సికింద్రాబాద్, డోర్నకల్ సమీపంలోని శ్రీరామ్ నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని వివరించారు. ఈ రైలు మార్గం యొక్క సుమారు పొడవు 304 కిలోమీటర్లు ఉండబోతున్నట్లు ఆయన తెలిపారు.

**ఆర్ అండ్ బి రోడ్లకు మహార్ద..**

రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం తెలుపుతూరూ. 80 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధుల ద్వారా నియోజకవర్గంలోని పలు మండలాల రోడ్లు నిర్మించబడతయని వారు తెలిపారు.

**బీసీ రిజర్వేషన్ను అడ్డుకున్నది బీజేపీ ప్రభుత్వమే**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, రెండు నాలుకల వైఖరి వహించే బీజేపీ నేతల దురుద్దేశం రాష్ట్ర ప్రజలందరికీ, దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి ప్రధానమంత్రిని కలిసి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే కోరిన ఎటువంటి స్పందన లేదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పై మంకుపట్టు వీడని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 18న రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న బిసి బంధు నిరసన కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మక్తల్‌లో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు రాజనర్సింహ, వాకిటి శ్రీహరి



చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రులు



సుందరీకరణ పనులకు శంకుస్థాపనలు చేస్తున్న మంత్రులు

**మక్తల్ టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రమాణాలతో కూడిన విద్య, మెరుగైన వైద్యం, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకి సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మక్తల్ మండల పరిధిలోని సంగం బండ (దివంగత చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్) రిజర్వాయర్‌తో పాటు మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు మిని ట్యాంక్‌బండ్‌లో చేప పిల్లలను మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి విడుదల చేశారు. అంతకుముందే రూ.377 లక్షల వ్యయంతో మక్తల్‌లో మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేసి వన మహోత్సవంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో 100 శాతం రాయితీతో 26 వేల చెరువుల్లో 88 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను "ఉచితంగా పంపిణీ" చేస్తున్నట్లు వెల్లడించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తమ ప్రాంతాలు సంగారెడ్డి, జోగిపేట, సదాశివ పేటలలో ఆ సామాజిక వర్గానికి చెందిన వాళ్లు చాలా ఉన్నారన్నారు. బీసీ సమాజంలో నాయకత్వం ఎదగాలని, తద్వారా వెనకబడ్డ కులాలకు బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందుతుందన్నారు. ఎస్సీ సామాజిక వర్గాల 30 ఏళ్ల పోరాటానికి చరమగీతం పడి వారి వర్గీకరణ కల నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అని, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. బీసీ సమాజంలో నూటికి నూరు శాతం కమిట్మెంట్ ఉన్న నాయకుడు వాకిటి శ్రీహరి అని ముదిరాజ్ కులంలో పుట్టిన శ్రీహరి ఆ జాతికే గర్వకారణం అని కొనియాడారు. సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీద బడుగు బలహీనర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పక్కన కృష్ణమ్మ పారుతున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మక్తల్ ప్రాంతానికి నీళ్లు రాలేదని, కాంట్రాక్టర్లను బతికించడానికే గత పాలకులు ప్రాజెక్టులు తెచ్చారని ఎద్దేవా చేశారు. గత పాలకుల మాటలే తప్ప చేతలు లేవు అన్నారు. గత పాలకులు మైక్ పట్టుకున్న ప్రతిసారి జీవో 69,14 అని కాగితాలు చూపించి మాత్రమే కాలం గడిపారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ ధ్వజమెత్తారు. పాలమూరు-రంగారెడ్డి కాలువల నీళ్లు ఇస్తాం అని కథలు చెప్పారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయకపోగా, నారాయణపేట, మక్తల్ కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తుంటే అడుగడుగునా అడ్డుకోవాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. భూ సేకరణలో భాగంగా భూములు ఇచ్చిన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఎకరానికి 14 లక్షలు ఉంటే 20 లక్షలు పెంచి ఇచ్చామని తెలిపారు. ఈ ప్రాంతం వెనుకబాటుతనానికి గురి కాకుండా మళ్ళీ ఒక భూత్పూర్, నేరెడ్గాం కాకుండా 94 రైతులు స్వచ్ఛందంగా ఈ ప్రాజెక్టుకు భూమి ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఏదైనా శాఖకు మార్చిలో బడ్జెట్ కేటాయిస్తే మళ్ళీ మార్చిలోనే బడ్జెట్ పెంచుతారు కానీ -మిగతా4లో..



# నేడే ఆఖరు

- శనివారంతో ముగియనున్న మద్యం టెండర్ల ప్రక్రియ
- శుక్రవారం ఒక్కరోజే 1524 దరఖాస్తులు
- ఈనెల 23న లక్కీడ్రా
- గడువు పెంచడంపై సర్కారు నో క్లారిటీ
- నేడు భారీ మొత్తంలో దాఖలయ్యే అవకాశం

**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబరు17, ప్రభాతవార్త:** మద్యం దుకాణాల టెండర్లకు శనివారంతో గడువుముగియనున్నది. ఉమ్మడి మహ బూబ్‌నగర్‌జిల్లాలోని 4డివిజన్లు, 14సర్కిళ్లు ఉండగా 230షాపుల కుగానూ శుక్రవారం ఒక్కరోజే 1524టెండర్లు దాఖలయ్యాయి. మొత్తంగా 2725 టెండర్లు వేసినట్లు అధికారుల చెబుతున్నారు. నేటితో గడువు ముగియనుండడంతో నేడు మరింత పెద్దమొత్తంలో దరఖాస్తులు వేసే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. టెండర్లకు సంబంధించి ఇదే నెల 23న లక్కీ డ్రా తీయనున్నారు. ఈదే రోజు మద్యం దుకాణాలకు టెండర్‌దారుల భవితవ్యం తేలనున్నది.

**రుసుము పెంచడంతో..**

గత ఏడాదితో పోలిస్తే ఈసారి దరఖాస్తుల మీద కొంత ప్రభావం ఎ డింది. అయితే ప్రధానంగా టెండర్ రుసులు రూ.లక్ష పెంచడమే ఇందుకు ప్రధాన కారణంగా దుకాణాదారులు, లైసెన్స్ హోల్డర్లు చెబుతున్నారు. ఒకేసారి ఒక్కో దరఖాస్తుపై రూ.లక్షల పెంచడం కొంత ఇబ్బందిగా మారినట్లు తెలుస్తున్నది. ఈక్రమంలో కొంత మంది కలిసి సిండికేట్ మారి దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ఎందుకంటే -మిగతా4లో..

# ప్రతీ కార్యకర్త బ్రాండ్ అంబాసిడరే

- 'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి
- ప్రతీ గ్రామంలోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- కాంగ్రెస్ బలపరచడమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యం
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దిశానిర్దేశం





కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల, అక్టోబర్ 17,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సత్తాను చాటాలని, ప్రతీ గ్రామంలోనూ విజయకేతనాన్ని ఎగురవేయాలని,ప్రతి కార్యకర్త కూడా కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడరే అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకూ తాను అండగా నిలబడతానని, అలాగే పార్టీ శ్రేణులు కూడా పార్టీని విజయపథంలో నడిపించడంలో తనకు సహకారం అందించాలని కోరారు. డీసీసీ ఎన్నికలపై అభిప్రాయాలను సేకరించడం కోసం కాంగ్రెస్ అధిష్టానం నిర్వహిస్తున్న సంఘటన్ సృజన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త తన బలమని చెప్పారు. కార్యకర్తలు అందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిగానే భావిస్తానని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడాలని, గడచిన 22 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకోవడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకం అవుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జడ్చర్ల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటించారు. నియోజకవర్గంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నవోదయ విద్యాలయం, త్రిపుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ లను మంజూరు చేయించానని గుర్తు చేసారు. నియోజకవర్గంలో విద్యుత్ కొరతను నివారించేందుకు ఇప్పటికే 21 సబ్ స్టేషన్లు మంజూరు చేయించాననీ ప్రస్తావించారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు పూర్తి స్థాయిలో సాధించే దిశగా కృషి చేస్తున్నానని వెల్లడించారు. ఒకప్పుడు జడ్చర్ల అంటే అది ఎక్కడ ఉందని అడిగే వారని, ఇప్పుడు జడ్చర్ల అంటే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో గుర్తుండేలా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. బాదేపల్లి పాఠశాల నూరేళ్ల పండుగ సందర్భంగా రాబోయే నవంబర్ 29న జడ్చర్ల -మిగతా4లో..

# మంత్రి శ్రీహరి చొరవతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో మార్పు

**మంత్రిని కలిసిన భూ నిర్వాసిత సంఘం నాయకులు**

**ఊట్కూర్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉన్న వారు పోటీ చేయరాదనే నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసిందని భూ నిర్వాసిత సంఘం నాయకులు పేర్కొన్నారు. భూ ఈ నిర్ణయానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చొరవ ప్రధాన కారణమని ప్రజా వర్గాలు అభినందిస్తున్నాయి. గత ప్రభుత్వ కాలంలో అమల్లో ఉన్న ఈ నిబంధన కారణంగా అనేక మంది ప్రజా సేవకులు, ప్రజా ప్రతినిధులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయలేక పోయారు. ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేస్తున్న ఈ నిబంధనపై పునరాలోచన చేయాల్సిన అవసరాన్ని -మిగతా4లో..



మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నాయకులు



ఎండిపోయిన మొక్కలపై ఆరా తీస్తున్న జిల్లా కలెక్టర్

## మున్సిపల్ అధికారులపై

# కలెక్టర్ ఆగ్రహం..!

- మొక్కలను సంరక్షించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు...!
- ట్యాంక్ బండ్ పై సరైన పర్యవేక్షణ లేక నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి...
- ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియం...

**వనపర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంక్ బండ్‌పై సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన సామాగ్రిని, మొక్కలను సంరక్షించడంలో విఫలమయ్యారని మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంకు బండుతో పాటుగా, ఇండోర్ స్టేడియంను -మిగతా4లో..

## జడ్చర్ల అభివృద్ధి కోసమే

# నా కొట్లాట..

**- మరోరెండు సార్లు నన్ను గెలిపిస్తే సీఎం అభ్యర్థి అవుతా..**

**- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబరు17, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని, తననుకూడా మరో రెండుసార్లు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే సీఎం అభ్యర్థిని అవుతానని జడ్చర్ల ఎమ్మెల్యేఅనిరుధ్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం జడ్చర్లలో డీసీసీ అధ్యక్షుడి ఎంపికకు సంబంధించి జరిగిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోమంత్రుల నియోజకవర్గాలకే నిధులు వెళుతున్నాయి. ఒకసారి కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో చూడండి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రికావడంవల్ల దాదాపుగా రూ.5000కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మంత్రుల నియోజకవర్గాలలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు పనులు జరుగుతున్నాయన్నారు. జడ్చర్ల నియోజకవర్గం ప్రజలు ఎన్నో ఆశలతో తనను ఎన్నికలలో గెలిపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతకైనా పోరాడుతాను అని చెప్పారు. ఇంకో రెండు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. నేను కూడా సీఎం అభ్యర్థిని అవుతా.. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాను అని ఎమ్మెల్యే చెప్పారు. అనిరుధ్‌రెడ్డి కేవలం నియోజకవర్గం కోసం కొట్లాడుతాడని, ప్రజల కోసమే, అభివృద్ధి కోసమే కొట్లాడుతాడని జడ్చర్లపై మంచి అభిప్రాయం ఉందన్నారు.

# పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్



గర్భిణీ స్త్రీలకు సీమంతా సామాగ్రిని అందజేస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ప్రతి మనిషి శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికా హారం తీసుకోవడం అత్యంత అవసరమని, ఫలితంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 16 వరకు జాతీయ పోషణ మాసం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో ఐసిడిఎస్ గద్వాల అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఏటా పోషణ మాసం కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు గర్భం దాల్చిన సమయం నుంచి ప్రసవం అనంతరం బిడ్డకు సుమారు వెయ్యి రోజులు పౌష్టికాహారంతో కూడిన పోషణ ఆవశ్యకత గురించి వివరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఆహారంలో కార్బోహైడ్రేట్స్ తో పాటు ప్రోటీన్స్, విటమిన్స్, తదితర సమపాళ్లల్లో ఉంటేనే సంపూర్ణ పౌష్టికాహారం తీసుకున్నట్టని పేర్కొన్నారు. పౌష్టికాహారం ఆవశ్యకత గురించి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలకే కాక ఆయా కుటుంబాల్లోనే పురుషులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కుటుంబానికి ఆర్థిక విషయాల్లో ముఖ్య భూమిక పోషించే మగవాళ్లకు పోషణ విషయంపై అవగాహన ఉంటే అందుకు అనుగుణంగా ఆహారంపై ఖర్చు చేయడానికి అవకాశం ఉందన్నారు. ఆయా అంగన్వాడి కేంద్రాల పరిధిలోని ఉండే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం నుంచి సరఫరా చేసే పాలు, గుడ్లు, ఇతరత్రా ఆహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. గర్భంలోని బిడ్డ ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని, సరైన పోషణ ఉంటేనే ఆ బిడ్డ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. గతేడాది యూనిసెఫ్ నివేదిక ప్రకారం మన జిల్లాలో తక్కువ బరువుతో శిశువులు జన్మించడం జరిగిందని గుర్తు చేస్తూ, జిల్లాలో శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహార ఆవశ్యకత గురించి ఒక్క నెలలోనే కాదు ఏడాదంతా తరచూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు, ఆయాలపై ఉందన్నారు. ప్రతి చిన్నారి పోషణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నెలవారీగా శిశువుల బరువు, ఎత్తు తెలుసుకుంటూ వారికి అవసరమైన ఫీడింగ్ అందజేయాలన్నారు. చిన్నారులకు కనీసం ఆరేళ్ల వయసు వరకు అందించే పౌష్టికాహారం వారి ఆరు దశాబ్దాల జీవితానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం కలెక్టర్, ఇతర అధికారులు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, శిశువులకు అన్నప్రాసన, గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పోషణ ఆవశ్యకతను వివరించే గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పోషణ గురించి, డ్రగ్స్ నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద, డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప, డిప్యూటీ డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్, డిఆర్డిఎ ఏపిడి శ్రీనివాసులు, డిపిఎం సలోమి, బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు

**గద్వాల టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** టీఎస్పీఎస్సి గ్రూప్1 లో ఎంపికైన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించిన సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం ఐడీఓసీ ఛాంబర్ నందు ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో నన్నూరి మనోజ్ కుమార్ రెడ్డి , జి.రాజ్‌కుమార్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైన సందర్భంగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి అన్ని అంశాలను పరిశీలించి, పూర్తి అవగాహన కలిగించుకోవాలని సూచించారు. అలాగే, ప్రజలతో సానుకూల సంబంధాలు నెలకొల్పి, అన్ని సమస్యలు, సవాళ్లను అర్థం చేసుకొని, సమర్థవంతమైన సేవలు అందించాలని సూచనలు చేశారు. నల్లగొండ జిల్లా, మునుగోడు మండలం, గుడపూర్ గ్రామానికి చెందిన నన్నూరి మనోజ్ కుమార్ రెడ్డి టి ఎస్ పి ఎస్ సి గ్రూప్1 లో 11వ ర్యాంక్ సాధించి, జోగులాంబ గద్వాల్ జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. అలాగే, రంగా రెడ్డి జిల్లా, మీర్‌పేట్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ జి గ్రూప్1 లో 108వ ర్యాంక్ సాధించి గద్వాల్ జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలను ప్రారంభించారు.


కలెక్టర్ సంతోష్ కు బుక్ ను అందజేస్తున్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు

## మంత్రి చేతుల మీదుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న గోవర్ధన్ రెడ్డి

**గద్వాల టౌన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల కేంద్రంలో గల సరస్వతి టెక్నో ఇంటర్నేషనల్ పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా లీడ్ ఇండియా మరియు తెలంగాణ ప్రైవేట్ మేనేజ్‌మెంట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డును ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్ కరస్పాండెంట్లు. ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయ బృందం మరియు సరస్వతి టెక్నో పాఠశాల పాఠశాల ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



అవార్డును అందుకుంటున్న దృశ్యం

## నేటి బీసీ రిజర్వేషన్ల బందుకు సంపూర్ణ మద్దతు

**గద్వాల టౌన్ ,అక్టోబర్ 17, ప్రభాతవార్త:** బీసీల రిజర్వేషన్ల పై శనివారం తలపెట్టిన బీసీ రిజర్వేషన్ బందుకు నా సంపూర్ణ మద్ద తు ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణ మో హన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42 రిజర్వేషన్ ప్రకటించడం జరిగిందని, అట్టి రిజ ర్వేషన్ బిల్లును హైకోర్టు స్టే విధించి న విషయం తెలిసిందే, రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్డ్ చేర్చితే 42 బిసి లకు రిజర్వేషన్ అమలు చేయాలని వారు అన్నారు. బీసీ రిజరే షన్ల అమలుకు జెఎసి ఆధ్వర్యంలో తలపెట్టిన బందుకు అందరూ స్వచ్ఛందంగా సహకరించాలని వారు కోరారు. బందుకు మార్కెట్ యార్డు మద్దతు బీసీల రిజర్వేషన్ల అమలుకై పలు రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు నేడు తలపెట్టిన బీసీ బందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ హనుమంతు, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి లు అన్నారు. ఈ బందుకు మార్కెట్ యార్డు మర్చంట్ వ్యాపారులు, అసోసియేషన్ సభ్యులు, రైతులు అందరు సహకరించి తమ సంపూర్ణ మద్దతు తెలపాలని వారు కోరారు.

## సి.పి.ఆర్. విధానంతో ప్రాణాలను రక్షించుకోవాలి

**వీపనగండ్ల అక్టోబర్ 17, ప్రభాతవార్త:** అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను రక్షి ంచుకోవడానికి సిపిఆర్ విధానంను తెలుసుకోవాలని సాయికుమార్ తెలిపారు. వీపనగండ్ల ఆరోగ్య కేంద్రంలో సిపిఆర్ అనే అంశం మీద వైద్య బృందానికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ విధానాన్ని అనుసరించాలని ఆయన తెలిపారు. ప్రాణ రక్షణ కు అవసరమైన దశలను నేర్పడం జరిగింది. ఈ ప్రక్రియలో గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆడక పోవడం వంటి సందర్భాలలో సమయానికి సిపిఆర్ అందించడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. పక్కలో ఉన్న బాధితుడి పరిస్థితిని గమనించి అతనికి గుండె ఆగిపోయిన విషయాన్ని గమనించి వెంబడే బాధితుడు ఉన్న స్థలం దగ్గరికి చేరుకొని బాధితుడు బిగ్గరగా పిలవడం అతన్ని భుజంపై తట్టి స్పందిస్తున్నాడా లేదా అనే విషయాన్ని తెలుసుకోవాలని ఆయన తెలిపారు వెంటనే 108కి కాల్ చేసి సహాయం కోరాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వెంటనే వైద్యుని సలహాలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం పాల్గొనడం జరిగింది.


సి పి ఆర్ విధానాన్ని వివరిస్తున్న సాయి కుమార్

## నేడు బిసి బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**నారాయణపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో బీసీ సంఘాలు ఈ నెల 18వ తేదీన ప్రకటించిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ బీసీ రిజర్వేషన్ల కోసం చేపట్టిన ఈ బంద్‌కు మద్దతు తెలుపుతూ బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు లభించాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలందరు ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం బీసీలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశంతో జీ.ఓ నెం.09 ద్వారా నిర్ణయం తీసుకున్నప్పటికీ కొందరి ప్రోద్బలంతో కోర్టులో స్టే తెచ్చి బీసీల హక్కులను అడ్డుకోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలతో సంఘీభావం వ్యక్తం చేస్తూ 18వ తేదీ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి టౌన్, అధ్యక్షులు సలీం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు వితరణ

### కలెక్టర్‌కు అందజేసిన అరబిందో ఫార్మా ప్రతినిధులు

**మహబూబ్‌నగర్, అక్టోబరు17,ప్రభాతవార్త :** అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా సి .ఎస్.ఆర్ కింద గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ డెస్క్‌టాప్‌ల పంపిణీ అరబిందో ఫార్మా ఫౌండేషన్ (అరబిందో ఫార్మా లిమిటెడ్ యొక్క దాతృత్వ విభాగం, అనుబంధ సంస్థలు) మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలకు 20 లక్షల వ్యయంతో 50 కంప్యూటర్ డెస్క్‌టాప్‌లను పంపిణీ నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లోఅరబిందో ఫార్మా లిమిటెడ్ అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున్, అరబిందో ఫార్మా లిమిటెడ్ టి.జనార్ధన్ రెడ్డిలు జిల్లాకలెక్టర్ విజయేందిర బోయికి అందచేశారు. ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ మౌలిక సదుపాయాలతో బలోపేతం చేయడం మహబూబ్‌నగర్ జిల్లాలోని నిరుపేద గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా కంప్యూటర్ లను అందజేయడం పట్ల కలెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పరిశ్రమల శాఖ జి.ఏం. యాదయ్య, అరబిందో ఫార్మా ఫౌండేషన్ అడ్మినిస్ట్రేటర్ పి.కె. ఎన్ .వి.గోవర్ధన్ రావు, సి. ఎం. ఓ సుధాకర్ రెడ్డి ఉన్నారు.


కంప్యూటర్లను అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

## బంద్‌కు యాదవ ఇంటలెక్చువల్ ఫోరం మద్దతు

**మహబూబ్‌నగర్, అక్టోబరు17,ప్రభాతవార్త:** 42శాతం బీసీరిజర్వేషన్లకోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు జరగనున్న తెలంగాణ రాష్ట్ర బందు కు యాదవ ఇంటలెక్చువల్ ఫోరం మహబూబ్నగర్ జిల్లాశాఖ మద్దతిస్తున్నట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బైకానీ బాలుయాదవ్, సంఘం లీగల్ అడ్వైజర్ వై.రవికుమార్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు పి అంజన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, జనరల్ సెక్రటరీ భరత్ కుమార్ యాదవ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

### ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్‌నువిధుల నుంచి

## తొలగించాలని బిజెపి నేతల డిమాండ్

**ఆత్మకూర్ అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ గారిని తక్షణమే విగ్రహాల నుంచి తొలగించాలని ఆత్మకూరు పట్టణ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ నేతృత్వంలో శుక్రవారం రోజు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వార్డు అధికారికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని బీసీ కాలనీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అమృత జల పథకం పథకానికి గత జనవరి నెలలో మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ చేతుల మీదుగా పనులు ప్రారంభించి ముమ్మరంగా కొనసాగుతున్నప్పటికీ గురువారం రోజు అధికార పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ తో కలిసి మళ్లీ అదే పథకానికి టెంకాయ కొట్టి ప్రారంభించడం పట్ల వారు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. ఆత్మకూరు మండలానికి నీటి ఎద్దడి నివారించాలని ఉద్దేశంతో మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ జల పథకానికి 17 కోట్లు విచ్చించి పనులు పూర్తవుతున్న సందర్భంలో అధికార పార్టీ నాయకులు అదే పనికి మళ్లీ శంకుస్థాపనలు చేయడం ఎంపీ గారిని అవమానించడమేనని వారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఆత్మకూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు అభివృద్ధి పనుల విషయంలో ఒకరికొకరు పోటాపోటీగా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం ప్రభాతవార్త పాఠకులకు విధితమే. ఇదిలా ఉండగా పట్టణంలో అధికార పార్టీ నాయకులు మరోమారు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ తో కలిసి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులకు మళ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులు ప్రారంభిస్తున్నట్లుగా ప్రకటించుకోవడం ఎంతవరకు సమంజసమని బిజెపి నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ను తక్షణమే విధ్య నుంచి తొలగించాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు అనంతరం వార్డు అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరపల్లి ఆంజనేయులు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్గౌడ్ స్థానిక ఆత్మకూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అశోక్ గోపాల్ యాదవ్, మండల సూరి, ఆనంద్,, తమలి విజయ్ వెంకటేష్ , భీమ్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్ను విధుల నుంచి తొలగించాలని వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

## పేదోడికి నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారింది

**- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్**

**కల్వకుర్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పిం చిన రాజ్యాంగం ప్రకారం 5వ షెడ్యూల్లో అందరికీ సమాన విద్య కల్పించాలని పేర్కొన్న రాష్ట్రంలో విద్య సామాన్యుడికి అందని ద్రాక్షగా మారిందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు. శుక్రవారం కల్వకుర్తి ఆశ్రమ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 రోజులుగా సమ్మె చేస్తున్న దినసరి వంట కార్మికుల పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఆకలి కేకలు పెడుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. గిరిజన సంక్షేమానికి పాటుపడుతున్నామని చెప్పే ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు నరకాయాతన అనుభవిస్తుంటే కనిపించడం లేదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కల్వకుర్తి ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు వీధి దీపాలు డార్మెంటరీ వసతుల లేమితో విద్యార్థినిలు నానా అవస్థలు పడుతున్న పాలకులకు స్థానిక ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన్నారు. గత రెండు రోజులుగా భోజనం చేయకుండా వారి సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు ధర్నా చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యేకు విద్యార్థుల గోడును వినే సమయం లేదా సమస్యను తీర్చే సోయి ఈ ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు. 26 ఏళ్లుగా కష్టపడుతున్న వంట కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు టీచర్ల సమస్యలను కూడా శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. రాష్ట్ర జ్యువెనల్ హోమ్‌లో మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు రాష్ట్రానికి అవమానకరమని పేర్కొన్నారు. ఆయన వెంట మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు భవాండ్ల, మధు, మాజీ సర్పంచ్ సుశీల, మాజీ ఎంపీపీ జ్యోతి, మేకల శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, రామకృష్ణ, గుమ్మకొండ రాజు తాళ్ల సురేష్ గౌడ్ మల్లేష్ మహేష్ బండగల చందు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అడ్డుకుంటున్న బిజెపి

**సిపిఎం మండల కార్యదర్శి. డి బాల్ రెడ్డి**

**వీపనగండ్ల అక్టోబర్ 17, ప్రభాతవార్త :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అడ్డుకుంటున్న బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టాలని సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వీపనగండ్ల మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండలకార్యదర్శి డి బాల్రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని అయితే చట్టసభల్లో దీనికి ఆర్డినెన్స్ కల్పించాలని గవర్నర్కు పంపించిన కేంద్ర ప్రభుత్వం గవర్నర్ విధుల్లో జోక్యం చేసుకుంటూ ఆర్డినెన్స్ పాస్ కాకుండా ఆ బిల్లును తొక్కి పట్టిందని ఆయన విమర్శించారు. దీన్ని అడ్డుకుంటున్న బీజేపీ వైఖరికి నిరసనగా మండల కేంద్రంలో పాత బ్యాంక్ ముందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండాఅన్యాయం చేస్తున్నా బిజెపి మొండివైఖరిని ఖండించాలన్నారు, ఒకవైపు రిజర్వేషన్లకు అడ్డుపడుతూ మరోవైపు బీసీసంఘాలు ఇచ్చిన బందుకు మద్ద తు ప్రకటించడం ద్వంద వైఖరిని ఖండించాలన్నారు. బిజెపికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే లోకసభలో బీసీలకు 42 చట్టం తీసుకొచ్చి 9వ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బాలస్వామి, మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న ,ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణ, నక్క ఆంజనేయులు, మిద్య శ్రీను, నవీన్, రాముడు తదితరులు పాల్గొన్నారు.


42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని రాస్తారోకో చేస్తున్న సిపిఎం కార్యకర్తలు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నిరసన

**ఆత్మకూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం రోజు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అజపాగ మాసన్న ఆత్మకూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దండు శ్రీను తదితరులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై బూటుతో దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని వారు విజ్ఞప్తి చేశారు. దేశంలోని అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్గా ఉన్నటువంటి బిఆర్ గవారిపై నే దాడి చేసి పది రోజులు కావస్తున్నా కనీసం దాడికి పాల్పడే వ్యక్తిపై కేసులు నమోదు చేయకపోవడం అగ్రకుల అహంకారానికి దర్పనమై వారు పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణిస్తూ తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అందులో భాగంగానే ఈనెల 27న జరగనున్న దళితుల ఆత్మగౌరవ సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు అనంతరం ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్ భాషా కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు సోంబాబు, గాలి పంపు శ్రీనివాసులు, జానకి రాములు, వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


చీఫ్ జస్టిస్పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలంటూ వినతిపత్రం సమర్పిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

## జీఎస్టీ తగ్గింపుతో పేద ప్రజలకు మేలు

**గద్వాల టౌన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ వస్తువులపై జీఎస్టి తగ్గించడం వలన ప్రతి కుటుంబానికి ఏడాదికి 20వేల రూపాయల ఆదా కలుగుతుందని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. గురువారం ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వస్తువులపై జీఎస్టి తగ్గింపు పై కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ2.0 సంస్కరణలో పన్నులు తగ్గించి ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ప్రజలు రోజువారీగా వాడే నిత్యవసర సరుకులపై. అలాగే కార్లు. వాహనాలపై. జీవిత బీమాపై. ప్రజలు వాడే మందులపై ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. వస్తువులు ధరలు పెరగడం సర్వసాధారణం కానీ ధరలు తగ్గడం అని చాలా అరుదని ప్రధాని మోదీ పిలుపుమేరకు మనం స్వదేశీ వస్తువులను వాడాల్సిన అవసరం ఉంటుందన్నారు. .ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా జీఎస్టి కన్వీనర్ అక్కల రమాదేవి. అల్లంపూర్ తాలూకా జీఎస్టి కో కన్వీనర్ రాజశేఖర్ శర్మ. మలేష్. నరేష్.మోహన్ గౌడ్. నరసింహ. కృష్ణ. బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.


జీఎస్టి తగ్గింపు పై మాట్లాడుతున్న బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

## బీసీ బందుకు స్వచ్ఛందంగా సహకరించాలి

**జడ్చర్ల మండల అధ్యక్షులు యాట రామకృష్ణ ముదిరాజ్**

**జడ్చర్ల అక్టోబర్ 17, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోలను జారీ చేసింది వీటిపై కొందరు తెలంగాణ హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చి తినే కంచంలో మన్ను పోసి బీసీలకు అన్యాయం చేస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం సామాజిక న్యాయం జరగాలంటే 60 జనాభా గల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని కోరుతూ రేపు అక్టోబర్ 18న తెలంగాణ బందుకు రాష్ట్ర పిలుపుమేరకు బీసీ జేఏసీ పిలుపుమేరకు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ పిలుపునిస్తుంది. కావున అందరూ బిజెపి కార్యకర్తలు అందరూ బీసీ నాయకులు అందరూ ఈ బందుకు స్వచ్ఛందంగా సహకరించాలని నా యొక్క మనవి.



## గండీడ్ ఎంపీడీవోగా మంజుల

**గండీడ్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** గండీడు మండల ఎంపీడీవోగా మంజుల శుక్ర వారం పదవి బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా సూపరింటెంట్ హరిచంద్ర రెడ్డి ఇన్చార్జి ఎంపీడీవోగా ఉన్న విషయం తెలిసిందే. మంజుల ఎంపీడీవోగా రావడంతో హరిచంద్ర రెడ్డి సూపర్డెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



## మాజీ సర్పంచ్ అదృశ్యం కేసు నమోదు

**ఆత్మకూర్ అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లగొండ కృష్ణ గత రెండు రోజులుగా కనిపించకుండా పోవడంతో భార్య నల్లగొండ చిన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లుగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు. ఈ నెల 15వ తేదీన ఇంటి నుండి బయలుదేరి ఆత్మకూరు వెళ్లి వస్తానని చెప్పి ఇప్పటివరకు జాడ తెలియకపోవడంతో భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.


కృష్ణ

## రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఆత్మకూరు విద్యార్థినులు

**ఆత్మకూర్ అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలు సహస్ర, చంద్రిక, కావ్య విద్యార్థినిలు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ వ్యాయామ ఉపాధ్యాయిని సంతోష మేడం విలేకరులకు తెలిపారు. ఈనెల 18 నుంచి జిల్లాలోని తిమ్మాపూర్ మండలంలో జరుగునున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఆత్మకూరు విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు వెంకటేష్,, దిండే మురళి, నరేందర్ తదితరులు విద్యార్థినిలను ప్రత్యేకంగా అభినందించారు.



## బిసి బంద్‌కు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ మద్దతు

**గద్వాల టౌన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, బిసి జెఎసి మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. తెలంగాణ బంద్ కు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ సంపూర్ణ మద్దతు తెలిపారు. బంద్ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జిల్లా కేంద్రంలోని క్రిష్ణవేణి చౌరస్తాలో ఉదయం 9:00 గంటలకు జరిగే నిరసన ప్రదర్శన కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన

**నారాయణపేటటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర 108 అంబులెన్స్ వారి ఆధ్వర్యంలో సిపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడానికి సిపీఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సిపీఆర్ ఎలా చేయాలి, ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. సిపీఆర్ అత్యవసర ప్రాణ రక్షణ పద్ధతి అన్నారు. అవగాహన కల్పించిన వారిలో 108 సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.

## బీసీ జేఏసీ బంద్‌లో బీజేపీ కార్యకర్తలు పాల్గొనాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రకారం సామాజిక న్యాయం జరగాలంటే 60శాతం జనాభా గల బీసీలకు 42శాతం రిజర్వేషన్ కావాలని కోరుతూ అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ బంద్‌కు పిలుపునిచ్చింది. దీనికి భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డిని జెఎసి నాయకులు శుక్రవారం కలిసి బందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. జిల్లాఅధ్యక్షులు పి శ్రీనివాస్‌రెడ్డి బిజెపిబందుకు సంపూర్ణమద్దతు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని జాతీయ, రాష్ట్ర పదాదికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా పదాధికారులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా సెల్ కన్వీనర్లు, జోనల్ ఇన్చార్జిలు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇతర ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**గద్వాల టౌన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం మన్నాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. గద్వాల పట్టణంలోని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు తన స్వగృహంలో వారికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కురవ గోవిందు, వేటప్ప, కాపు రాజు, .బోజన్న, రంగన్న, బోయ కృష్ణ, తెలుగు జమన్న, చిన్న నరసన్న, చిన్న మల్దకల్, రాముడు, పాగుంట తాయప్ప, జమన్న, రాజు, సుబాన్, గోవిందు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, రాజారెడ్డి, మోనేష్, వెంకటేష్ నాయుడు, ఎస్.రాము నాయుడు, శ్రీరాములు, రాజు నాయుడు, రజిని బాబు, అంజి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన



డీటీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయిపై చేసిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గజలప్ప, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల ఇన్‌చార్జి వెంకటప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, మల్లేష్ మాజీ ఎంపీటీసీ, శివకుమార్, ఎమ్మార్పీఎస్ టౌన్ కార్యదర్శి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్, మహేష్‌యాదవ్, ఉషానప్ప, ఆనంద్, బోరు అంజి, వెంకటప్ప, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన సంఘటనకు నిరసనగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జి మంద నరసింహ మన్యం మాదిగ రవికుమార్ తో బాటు పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.అందులో భాగంగా నారాయణపేట మండల కేంద్రంలో ఐతం తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ దాడి చేసిన దుండగులు వెంటనే అరెస్టు చేయాలని, వారిపై ఢిల్లీ ప్రభుత్వం కఠినంగా చర్య తీసుకోవాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మంద నరసింహ, మాన్యం మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్,ఈశ్వరమ్మ, సీఐటీయూ బాల్‌రాం, సిపిఎం కెవిఎన్‌పిఎస్ చంటి, రమేష్, చంద్రశేఖర్, సిపిఎం నాయకులు కాశీనాథ్, రాజు, రంగనాథ్, అర్జున్, బాలరాజు రాజు, కృష్ణ,కుర్మప్ప, అశోక్,కాశప్ప, మాసప్ప తదితరులు ఉన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

- ఢిల్లీ పోలీసులు నిందుతులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- భూత్పూర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు



భూత్పూర్ తహసీల్దార్ కిషన్‌నాయక్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**భూత్పూర్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడి అమానుష చర్య అని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బోరింగ్ నర్సింహులు అన్నారు.ఢిల్లీ పోలీసులు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయమై శుక్రవారం భూత్పూర్ మండల తహసీల్దార్‌కు బోరింగ్ నర్సింహులు నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు తహసిల్దార్ కిషన్‌నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో గద్దం రాములు,బజారు పరుశురాం,దొబ్బలి శ్రీశైలం,అబుబాకర్ సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్‌కి వినతి

**అయిజ అక్టోబర్ 17, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం అయిజ లో కళాశాలలకు సంబంధించిన బాలికల వసతి గృహాన్ని మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్ఎఫ్‌డి సిట కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటువంటి 32 గ్రామాలనుంచి మరియు వడ్డేపల్లి మండల పరిధిలో ఉన్న పలు గ్రామాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మరియు వివిధ కళాశాలలకు రావడం జరుగుతుందని అయితే విద్యార్థినిలకు సరైనసమయానికి బస్సు సౌకర్యాలు లేక కళాశాల సమయానికి చేరుకోలేకపోతు అదేవిధంగా సాయంత్రం వేళలో కళాశాలను వదిలిన తర్వాత రాత్రి 7గంటల సమయంలో కూడావారి యొక్క గ్రామాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారు.విద్యార్థుల యొక్క భవిష్యత్తును వారి యొక్క చదువులను దృష్టిలో పెట్టుకొని కళాశాలకు సంబంధించినటువంటి బాలికల వసతి గృహాన్ని నిర్మించాలనితెలియజేస్తున్నాం అదే విధంగా ఏదైతే ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చదువుకోవడానికి ఇక్కడి నుండి దూర ప్రాంతాలకువెళ్లాల్సి వస్తుందని పట్టణంలోనే ప్రభుత్వ జూనియర్‌కళాశాల మరియు డిగ్రీ కళాశాలకు స్థలాలను కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ యొక్క సమస్య పైన స్పందించడం లేదుకాబట్టి ఈ సమస్యలపైన స్పందించి డిగ్రీ కళాశాలను నిర్మించి విద్యార్థుల యొక్క చదువులను వారి భవిష్యత్తులను ముందుకు తీసుకెళ్లే విధంగా చేయవలసిందిగా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్ రఘువంశీ నగర సంయుక్త కార్యదర్శి నరేష్, పవన్ కుమార్ జస్వంత్ పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాలనియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.నారాయణపేట బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో నారాయణపేట పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరి స్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీ లించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్‌ప్రింట్ డివైస్‌తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరిపోల్చారు.పౌరులుఎటు వంటిఅనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలి

**దామరగిద్ద అక్టోబర్ 17 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ అధికారికి పిడెంపల్లి రోడ్డు గుంతలు ఏర్పడి రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు ఉండడం వలనవాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున రోడ్డును మరమ్మత్తు చేయగలరని మరియు మల్‌రెడ్డిపల్లి నుండి కానుకుర్తి వరకు, పిడెంపల్లి నుండి దామరగిద్ద మెయిన్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లతో నిండి ఉన్నాయి. అలాగే ఆర్టీసీ అధికారులకు బస్సు నడపాలని విన్నవించిన రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండడం వలన బస్సులు నడపడం లేదని, చెట్లను తొలగిస్తేనే బస్సు నడుపుతామంటున్నారు. అలాగే కానుకుర్తి నుండి మండల కేంద్రానికి వచ్చే హైవే రోడ్డుపై కంప చెట్లు మూలమలుపుల దగ్గర దట్టంగా గుబురుగా ఉండడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తక్షణమే ఈ చెట్లను ఆ గ్రామపంచాయతీ పరిదిలోని కార్మికుల చేత చెట్లను తొలగించవలసిందిగా కోరుతున్నామని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మహేష్ కుమార్ యాదవ్, కనకప్ప, మరియు వంశీ, కార్తిక్, శ్రీశాంత్ రఘువీర్, రఫీ, రాఘవ, నాగేష్, శివకేశవ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

**దామరగిద్ద అక్టోబర్ 17 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు,అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు. శుక్రవారం దామరగిద్ద మండలం, క్యాతన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్,డ్రగ్స్,గంజాయి, ట్రాఫిక్‌చట్టాలు, సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అన ర్థాలు, పోటీ పరీక్షలగురించి, లీడర్‌షిప్‌లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీటీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలుఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్‌షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్‌షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్‌లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలి

- డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ





మాట్లాడుతున్న సిరాజ్ ఖాద్రీ

**మహబూబ్‌నగర్, అక్టోబరు17, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ ను ముందుకు తీసుకెళుతుంటే కొన్ని దుష్టశక్తులు ఆపాలని ప్రయత్నాలు చేస్తున్నాయని డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కోసం నేడు జరిగే తెలంగాణ బంద్ లో జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని కోరారు. ఉదయం నుంచి ఈ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకుడు మైత్రి యాదయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామన్నారు. కాని బీజేపీ ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చడం లేదని ఆరోపించారు. బంద్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని మద్దతు పలకాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే కచ్చితంగా చేసి తీరుతుందన్నారు. సమావేశంలో డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్‌అధ్యక్షులు సాయిబాబా,ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలమంతా ఐక్యమవుదాం.. నేటి బంద్‌ను విజయవంతం చేద్దాం



నేటి బంద్‌ను విజయవంతం చేసేందుకు ఐకమత్యంతో ముందుకు వచ్చిన బీసీలు

**రాజాపూర్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలునిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించే బంద్ కార్యక్రమంలో బీసీ నాయకులు పార్టీలకతీతంగాపాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ బంద్ కార్యక్రమానికి మండల వ్యాపారులు, విద్యా సంస్థలు, అందరు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి బందుకు అఖిల భారత యాదవ మహాసభ సంపూర్ణ మద్దతు

-బీసీ జాగృతి సేన రాష్ట్ర నాయకులు బాలగోపాల్ యాదవ్, న్యాయవాది రఘువీర్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ జాగృతి సేన రాష్ట్ర నాయకులు బాలగోపాల్ యాదవ్, న్యాయవాది రఘువీర్ యాదవ్

**నారాయణపేట టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త:** నేటి బందుకు అఖిలభారత యాదవ మహాసభ సంపూర్ణ మద్దతు తెలుపాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్, బీసీ జాగృతి సేన రాష్ట్ర నాయకులు వెంకటేష్ యాదవ్ పిలుపు నిచ్చారు. అసలైన బీసీలకు రావలసిన 42శాతం రిజర్వేషన్ల సాధన కొరకు రాష్ట్రంలోని బీసీ సంఘాల జైంట్యాక్షన్ కమిటీ మరియు జాగృతి బీసీ సేన ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర బంద్‌కు పార్టీలకతీతంగా సంపూర్ణ మద్దతు తెలుపాలన్నారు.అందుకోసం యాదవుల తరఫున అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర శాఖ కూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదన్నారు. అంతేకాకుండా ఈ బందులో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా యాదవులందరూ కూడా పార్టీలకతీతంగా పూర్తిస్థాయిలో ఈ బందులో జయప్రదం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బాలగోపాల్‌యాదవ్, చిన్నయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ బందుకు అన్ని పార్టీలతో పాటు భారతీయ జనతా పార్టీ కూడా సంపూర్ణ మద్దతు తెలపడం సంతోషకరంగా ఉందని, ఈ హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటంలో పొరపాట్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించి ముందు ముందు ఈ సమిష్టి సాధన ఉద్యమం విషయంలో మరోసారి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు పడాలని అధికారంలో ఉన్నవారికి ప్రతిపక్షంలో ఉన్న నాయకులకు బీసీల ప్రయోజనాలు సాధన కొరకు మరింత పకడ్బందీగా వ్యూహాన్ని రూపించుకొని పోరాడాలని ఎక్కడా కూడా రాజ్యాంగంలో ఉన్న నియమ నిబంధనల పరిమితి మేరకు మన పకడ్బందీ విధంగా పోరాటం చేస్తే తమిళనాడు తరహాలో రాష్ట్రంలో అసలైన బీసీలకు 42 రిజర్వేషన్ల విషయంలో విజయం సాధిస్తామని తెలిపారు. అంతవరకు మన పోరాటాన్ని మన న్యాయబద్ధమైన ధర్మ పోరాటాన్ని విశ్రాంతి లేకుండా రేపటి బందుతో ప్రారంభించి అంతిమ విజయం వరకు కొనసాగించాలని కోరారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు అన్ని పార్టీలు కలిసిరావాలి

- నేటి బీసీ బంద్‌కు మద్దతు పలకండి :

భూత్పూర్‌లో బీసీ జేఏసీ చైర్మన్ మేకల సత్యనారాయణ

**భూత్పూర్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు అన్ని పార్టీలు కలిసి కట్టుగారావాలని భూత్పూర్ అన్ని పార్టీల బీసీ జేఏసీ చైర్మన్ మేకల సత్యనారాయణ పిలుపునిచ్చారు.శుక్రవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని మునిరంగస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటైన అన్ని పార్టీలకు చెందిన బీసీ నాయకుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా బీసీ జేఏసీ భూత్పూర్ మండల చైర్మన్ మేకల సత్యనారాయణ మాట్లాడుతూ బీసీల 42శాతం రిజర్వేషన్ రాజ్యాంగం 9వ షెడ్యూల్డ్‌లో చేర్పించకుండా,పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఆరోపించారు.దేశంలో యాభై శాతానికి పైగా ఉన్న బీసీలు సామాజిక,విద్య,రాజకీయ రంగాలలో 42శాతం రిజర్వేషన్ పొందాల్సిన అవసరమెంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తూర్ నారాయణగౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్‌రెడ్డి అమలుకాని బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లును తెచ్చి బీసీలను మోసం చేశారని ఆరోపించారు.బీసీలంతా ఏకమై హక్కుల కోసం పోరాడాల్సిన అవసరముందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి టి మురళిధర్‌గౌడ్,మనెమోని సత్యానారాయణ, గొడుగు వెంకట నారాయణ, సత్తూర్ అశోక్‌గౌడ్,పులగుర్ల మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నుంచి గోవర్ధన్‌గౌడ్,మేకల వేణు,ఎంకంపల్లి నాగరాజు బీజేపీ నుంచి గంగాపురం రవీందర్,ఎంకంపల్లి మల్లేష్ పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుటకు మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీ



సమావేశంలో బీసీ సంఘాల నాయకులు

**శ్రీరంగాపూర్ మండల్ అక్టోబర్17 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల భారతీయ జనతా పార్టీ బీసీ సంఘాల ఐక్యవేదిక కోరిక మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి తక్షణమే స్థానిక ఎన్నికలు జరిపించడానికి శనివారం రోజు బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని శ్రీరంగాపూర్ మండల ఇన్చార్జి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ నాయుడులు తెలిపారు. బీసీ సంఘాల నాయకులు బంద్‌లో పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు యాదవ్, రాజు, నరేష్ యాదవ్, మధు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సిట్టి రాజుల శివ, ఎల్ల స్వామి,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ పెంచాలి





నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

**బిజినేపల్లి అక్టోబర్17 ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. పూలే అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ గవర్నర్కు పంపిస్తే ఆమోదం తెలపకుండా నిర్లక్ష్యం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. 6 నెలల కింద రాష్ట్రపతి గారికి కూడా పంపిస్తే ఆ ఫైల్‌ని తొక్కి పెట్టారని దీనికి కారణం కేంద్ర బీజేపీ ప్రభుత్వమే అని దుయ్యబట్టారు. రిజర్వేషన్‌పై అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమంతు, సత్యనారాయణ, శ్రీశైలం, కృష్ణయ్య, రాజు, రమేష్ తదితరులు ఉన్నారు.

## నేడు బందును విజయవంతం చేయాలి

బిసి పొలిటికల్ జేఏసీ

**మూసాపేట అక్టోబర్17 ప్రభాతవార్త :** బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం తెలంగాణలో నిర్వహించే బందును విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ మూసాపేట మండల అధ్యక్షుడు నల్ల తిరుపతయ్య గౌడ్ కోరారు. జెండా అజెండాలను వదిలి రిజర్వేషన్ల సాధనకై బీసీలు ఐక్యంగా ఉద్యమించాలని హైకోర్టులో బీసీ రిజర్వేషన్ అడ్డుకున్న వారికి తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. బీసీ సంఘాల బందు పిలుపును మూసాపేట మండలంలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు రాష్ట్ర బంద్‌కు సిపిఐ మద్దతు

**నారాయణ పేట అక్టోబర్ 17ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి అడ్డుకట్ట వేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తూ నేడు జరగనున్న రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సంతోష్ తెలిపారు. జనాభాలో 50శాతం పైబడిన బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో తెచ్చిన బిల్లును రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తూ అడ్డుకుంటున్నాయని ఆయన అన్నారు. ప్రత్యేకంగా బీజేపీ అసెంబ్లీలోమద్దతుగా మాట్లాడి కేంద్రంలో మాత్రం అడ్డుకునేప్రయత్నాలుచేస్తోందని విమర్శించారు.బీసీలకు మరలా అన్యాయం జరగకుండా 42శాతం రిజర్వేషన్ బిల్లు సాధనకై సిపిఐముందుండి పోరాడుతుందని తెలిపారు.బంద్ విజయవంతం కావడానికి బీసీ సంఘాలు, ప్రజా సంఘాలతో కలసి సిపిఐశ్రేణులు పెద్దఎత్తున పాల్గొంటాయని వెల్లడించారు.

## బందును విజయవంతం చేద్దాం

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు కోసం జరిగే బందులో పార్టీలకతీతంగా మద్దతు పలికి విజయవంతం చేయాలని శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బందుకు అధికార కాంగ్రెస్ పార్టీతో బాటు బిజెపి, బిఆర్ఎస్ మద్దతు తెలిపారన్నారు. హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటంలో అధికారంలో ఉన్న వారికి ప్రతిపక్షంలో ఉన్న నాయకులు బీసీల ప్రయోజనాల సాధన కొరకు మరింత పకడ్బందీగా వ్యూహాన్ని రూపించుకొని పోరాడాలన్నారు. న్యాయబద్ధమైన ధర్మ పోరాటాన్ని విశ్రాంతి లేకుండా రేపటి బంధుత్వం ప్రారంభించి అంతిమగ్యం వరకు కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.



సంఘీభావం తెలుపుతున్న నాయకులు



మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్,అక్టోబరు17,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ బద్దంగా చట్ట సవరణ చేసి 42శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. జీవో ప్రకారం రిజర్వేషన్ సాధ్యం కాదని పార్టీ తరుపున చెప్పిన ప్రభుత్వం వినలేదని, బీఆర్ఎస్ పార్టీ చెప్పినట్లే జరిగిందన్నారు. స్థానిక సంస్థలో అయినా రిజర్వేషన్‌ఉంటే రాజకీయంగా సమానత వస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులను అధికారులు బయటికి తీయొద్దని, విద్య, వ్యాపార సంస్థలు బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 42శాతం రిజర్వేషన్ సాధించే విధంగాపోరాటం సాగాలన్నారు. సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజ్, మాజీ జడ్పీటీసీ నరేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, నరేందర్ పాల్గొన్నారు.

## నేడు బంద్‌కు సంపూర్ణ మద్దతు

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



**దేవరకద్ర,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ,బీసీ సంఘాలు నేటి తెలంగాణ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. నేటి తెలంగాణ బంద్‌కు మహబూబ్‌గర్ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా మరియు దేవరకద్ర, కౌకుంట్ల,నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బంద్‌కు ప్రగతిశీల యువజన సంఘం సంపూర్ణ మద్దత

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ

**దామరగిద్ద అక్టోబర్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీ.వో.నెంబర్ 09 ఆర్డినెన్సు పై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా అక్టోబర్ 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బందు కార్యక్రమాన్ని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ బలపరుస్తూ మద్దతు నిలుస్తుందన్నారు. బందులో యువకులకు అధిక సంఖ్యలో పాల్గొనాలనీ తెలియజేస్తుందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనకబడిన వారికి సామాజిక న్యాయం జరగాలన్నారు.దానికి ఆయా జనాభా ప్రాతిపదికగా వర్గీకరణ చేపట్టి, అన్ని రకాల ఉపాధి, ఉద్యోగాలు, విద్యా, రాజకీయ రంగాలలో తగిన భాగస్వామ్యం కలిగి ఉండాలన్నారు.42శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను ప్రగతిశీల యువజన సంఘం క్రియాశీలంగా పాల్గొంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిమధు, జిల్లా నాయకులు మహేష్,తాయప్ప,రాజు, మల్లేష్, హనుమంతు, శ్రీను ,వెంకటేష్, తాయప్ప, తరుణ్, నరసింహ, శంకర్, రవి పాల్గొన్నారు.

## బంద్‌ను విజయవంతం చేయాలి

**ఉప్పునుంతల, అక్టోబర్17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తు నేడు శనివారం తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ జాయింట్ పిలుపునిచ్చారు. బిసి బంద్ కార్యక్రమంలో బీసీ సోదరులతో పాటు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలుకుతూ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పునుంతల మండల బీసీ జాయింట్ పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓ దినపత్రిక ఎడిటర్, రిపోర్టర్‌పై దాడి చేసి, అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వివిధ పార్టీల నాయకులతో బాటు పిడిఎస్‌యు,సిపిఐ,సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతును తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న మీడియాపై దాడి చేయడం సరికాదన్నారు. రాజకీయాలు ఏ పార్టీకి శాశ్వతం కాదన్నారు. పార్టీ పరంగా ఏమైనాసమస్యలు ఉంటే పార్టీల వారికి తేల్చుకోవాలన్నారు. రోజురోజుకు రిపోర్టర్లపై, ఎడిటర్లపై దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రత్యేకచట్టాన్ని తీసుకురావాలన్నారు.దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రిపోర్టర్ లంతా ఐక్యంగా ఉండి పోరాటాలు అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. నిరసన కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులతో పాటు, జర్నలిస్టుల యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఏఎస్ఐ ఆంజనేయులు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎఎస్ఐ ఆంజనేయులు

**నారాయణపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ.ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ మోసాలు దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లను నమ్మకూడదని బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీ ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. అలాగే ఇంటి మరియు వాహన భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ సైబర్ మోసం లేదా దొంగతనానికి గురైన వారు వెంటనే డయల్ 100,1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

